తెలుగు దిన పత్రిక https://aksharagalam.com



# అక్షరగళం

నిజం..నిర్భయంగా

గ్రేటర్ -హైదరాబాద్



## సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌ను

# ఏర్పాటు చేసే వరకు పోరాటాన్ని ఆపేది లేదు

**మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**

**అక్షర గళం, సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషః ను ఏర్పాటు చేసే వరకు పోరాటాన్ని ఆపేది లేదని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపడతామని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో ఆదివారం బాలం రాయ్ లోని లీ ప్యాలెస్ లో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎంతో గణ చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరును, అస్థిత్వాన్ని దెబ్బ తీయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈ నెల 17 వ తేదీన 10 వేల మందితో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఎంజీ రోడ్ లోని గాంధీ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు, జెండాలతో శాంతి ర్యాలీ నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగుతామని చెప్పారు. ధర్నాలు, రాస్తారోకో, బంద్ లు, దీక్షలు నిర్వహిస్తామని వివరించారు.

అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ప్రకటించారు. చరిత్రకు ఆనవాలుగా ఉస్మానియా యూనివర్సిటీ, రాష్ట్రపతి విడిది చేసే అతిధి గృహం బొల్లారంలోనే ఉందని తెలిపారు. అదేవిధంగా దక్షిణ మధ్య రైల్వే కార్యాలయం, గాంధీ హాస్పిటల్, మోండా మార్కెట్, నిజాం కాలంలో నిర్మించిన 120 అడుగుల క్లాక్ టవర్, ఆర్మీ క్యాంప్ కూడా ఇక్కడే ఉందని చెప్పారు. ఇవన్నీ చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా ఆయన చెప్పారు. ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా, మా మనోభావాలను పట్టించుకోకుండా నీ ఇష్టమొచ్చినట్లు చేయ డానికి నీ అయ్య జాగీరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా అస్థి త్వాన్ని దెబ్బతీస్తాం, చరిత్రను చెరిపేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులను కాలరాస్తారా అని ప్రశ్నించారు. ఎంతో ప్రశాంతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసి ఉండే ప్రాంతాన్ని నీ అబ్బ జాగీరు లా ముక్కలు చేస్తానంటే ప్రజలు నిన్ను ముక్కలు చేస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ళ లో ఏం చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. డీ లిమిటేషన్ లో డివిజన్ ల విభజన ఇష్టానుసారంగా చేశారని ధ్వజమెత్తారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా గూగుల్ మ్యాప్ ల ఆధారంగా ఇష్టారీతిన డివిజన్ లను ఏర్పాటు చేశారని అన్నారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో డివిజన్ ల విభజన పై మేయర్, డిప్యూటీ మేయర్ లను ప్రశ్నిస్తే వారికి కూడా తెలవదని చెప్పడం సిగ్గుచేటు ఇంకొకటి ఉండదన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు ప్రకటన వచ్చే వరకు పార్టీలకు అతీతంగా నిర్వహించే ఈ పోరాటంలో కలిసొచ్చే అన్ని పార్టీలను కలుపుకు పోతామని చెప్పారు. పోరాటానికి మద్దతుగా వివిధ వ్యాపార, వాణిజ్య, కార్మిక సంఘాలు, జర్నలిస్టు, కుల సంఘాలు, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ లు సమావేశంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, కార్పొరేటర్ లు హేమలత, మహేశ్వరి, సామల హేమ, ప్రసన్న, సునీత, శైలజ, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, నాయకులు టి ఎన్ శ్రీనివాస్, సభ్యులు పాండు యాదవ్, లోకనాథం, నళిని ప్రభాకర్, ముఠా జయసింహ, నర్సింహ ముదిరాజ్, వివిధ వ్యాపార, వాణిజ్య, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో కాంగ్రెస్

# సంక్రాంతి సందడి

### పార్టీ సందేశాన్ని చేరవేసిన పతంగులు..

**అక్షరగళం,కూకట్‌పల్లి:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని, కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో పార్టీ సందేశాన్ని వినూత్నంగా చేరవేశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు కుక్కల వినయ్ ముద్గిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఫతేనగర్ పైప్ లైన్ రోడ్ వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకుల చిత్రాలతో కూడిన ప్రత్యేక పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై చిన్నారులు, యువకులతో కలిసి సంక్రాంతి సంబరాల్లో క్రియాశీలకంగా పాల్గొని వారికి పతంగులు పంపిణీ చేశారు. ముఖ్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేష్, నిర్వాహకుడు వినయ్ ముదిరాజ్ చిత్రాలతో ముద్రించిన పతంగులు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంక్రాంతి పండుగ వాతావరణంలో చిన్నారులు, యువత ఉత్సాహంగా పాలుపంచుకుంటూ ఆనందించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ఇలాంటి ప్రజాకర్షక కార్యక్రమాల ద్వారా పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేయడమే కాక, కాంగ్రెస్ పార్టీ సందేశాన్ని, ముఖ్య నాయకుల గుర్తింపును ప్రజలలోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. పార్టీ సందేశం పతంగుల రూపంలో ఆకాశంలో విహరిస్తూ అందరికీ చేరవేస్తున్నామని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, అశోక్, రమేష్, క్యాసరాజు ఇతర కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.





## కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో

# కోలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**అక్షర గళం, కుత్బుల్లాపూర్:** కొమురవెల్లి మల్లికార్జున స్వామి (మల్లన్న) ఆలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నార్సింహా రెడ్డి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి , టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపాతి రెడ్డి లు పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు

# డి.వి.జి ట్రస్ట్ ఆర్థికసాయం

**అక్షర గళం, శేరిలింగంపల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలో నివసించే నజీర్ (68) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్



గౌడ్ స్థానిక నాయకులును ఆదేశించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా రూ.5,000లు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, ఖలీమ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనుల నిర్వహణకే ప్రాధాన్యత

**యాచారం, అక్షరగళం:** గ్రామంలో పారిశుధ్య పనుల నిర్వహణకే ప్రాధాన్యతని ఇస్తున్నట్లు నల్లవెల్లి గ్రామ సర్పంచ్ సభావత్ కిషన్ నాయక్ అన్నారు. ఆదివారం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులున్న భారీ కంపచెట్లను తొలగించారు. పలు వార్డుల్లో ఉపసర్పంచ్ కాసాని రవి గౌడ్ తో కలసి పర్యటించారు. గ్రామంలో మౌళిక వసతులు, మంచినీటి సమస్యలు దశలవారీగా పరిష్కరించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



## రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని

# మరింత అభివృద్ధి పరుస్తాం

**● బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**అక్షర గళం, (కుత్బుల్లాపూర్):** రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం జీడిమెట్ల డివిజన్ మహా నగర్ ఎస్టేట్స్ లో రూ. 8.74 లక్షల తో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పార్కుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించవచ్చన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నార్ల కంటి కుమార్, ఉపాధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, సంయుక్త కార్యదర్శి కె. కవికాజ్, ఈశ్వర్ రావు, భాస్కర్ నాయుడు, కోశాధికారి సింగం ధర్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాదగిరి, వెంకటేశ్వరరావు, కె.రాజు, సంక్షేమ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కెపి.వినయ్, నార్ల కంటి శ్యామ్, ఆటోబలరాం, కుంట వేణు, కాలే గణేష్, బాల మల్లేష్, విజయ హరీష్, జయం చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**అక్షర గళం, గచ్చిబౌలి:** స్వాతంత్ర్య సమరయోధులు, వడ్డెర ముద్దు బిడ్డ , రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 219 వ జయంతి సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్ లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.

ఈ సందర్భంగాఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వడ్డెరల ముద్దు బిడ్డ ,స్వాతంత్ర్య సమరయోధులు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 219 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తు న్నామన్నారు. సిపాయిల తిరుగుబాటుకు ముందే బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు వడ్డే ఓబన్న. దేశం కోసం పోరాడిన తొలి స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకలా నిలిచారు. ఆయన సాగించిన అలుపెరుగని పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుందామన్నారు. ఆయన పోరాట జీవితం యువతకు ఆదర్శం అని కొనియాడారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని అన్నారు. ఈ కార్య క్రమంలో వడ్డెర సోదరులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాభివృద్ధికి విరాళం

**యాచారం, అక్షరగళం:** మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం నిర్మాణానికి తమ వంతుగా పనులు చేపట్టే సమయంలో 7 లక్షల విరాళం అందజేసిన దాత బందే ప్రతాప్ రెడ్డి ఆదివారం ఆలయాభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆలయ చైర్మన్ బందే మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, ఆలయ కమిటి సభ్యుల సమక్షంలో ఆలయాభివృద్ధికి మరో 5 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనేమోని రవీందర్, వార్డు మెంబర్లు జంగిలి రమేష్, సముద్రాల ప్రవీణ్, నందు, కమిటీ సభ్యులు గొట్టే మల్లేష్, కామేటి అంజయ్య, బాకారం వీరారెడ్డి, అంజన్ రెడ్డి, నీలం శ్రీరాములు, నీలం పాండు, సాటు మల్లేష్ తదితరులున్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనలో

# ప్రభుత్వం ముందుంటుంది

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**అక్షర గళం, కూకట్‌పల్లి:** మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు . ఆదివారం నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ సఫ్దర్ నగర్ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారమై పాదయాత్ర



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామన్నారు. నిధులకు లోటులేదని ఎన్ని నిధులైనా కేటాయించేందుకు సిద్ధమన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన లైఫ్ కేర్ న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ సెంటర్ను ఆయన ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, జమీర్ ,విట్టల్ రెడ్డి, మోయనుద్దీన్, హుస్సేన్, బార్కాత్ అలి, లక్ష్మయ్య, అబ్దుల్లా, నజీర్, మైనారిటీ యూత్ నాయకులు , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## తక్కళ్లపల్లి సర్పంచ్ మారేడుపల్లి నరేందర్ రెడ్డి

**యాచారం, అక్షరగళం:** యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తక్కళ్లపల్లి గ్రామ సర్పంచ్ మారేడుపల్లి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో తక్కళ్లపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ – 5 టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని, క్రీడాకారులు సోదరభావంతో క్రీడాస్ఫూర్తిని చాటాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ సువర్ణ, సూదిని వేణుగోపాల్ రెడ్డి, ఆర్గనైజర్లు, క్రీడాకారులు తదితరులున్నారు.

## ఈ నెల 17న సికింద్రాబాద్ ముట్టడికి

# లష్కర్ జిల్లా సాధన సమితి పిలుపు

**అక్షర గళం, సికింద్రాబాద్ :**

సికింద్రాబాద్ అస్తిత్వంపై జరుగుతున్న కుట్రకు నిరసనగా లష్కర్ జిల్లా సాధన సమితి కార్యాచరణను నిర్ణయించింది. గ్రేటర్ సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఇవాళ సికింద్రాబాద్ ముఖ్య నేతలు సమావేశమయ్యారు. సికింద్రాబాద్‌లోని బాలం రాయిలీ ప్యాలెస్‌లో లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యచరణను ప్రకటించారు. ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్యారడైజ్ గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్వహించారు. 10 వేల మందితో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ముట్టడించాలని నిర్ణయించారు.

## ఆపద సమయంలో జనసేవదళ్

# కార్యకర్తల కృషి వెలకట్టలేనిది...

**అక్షర గళం, కుత్బుల్లాపూర్:** ప్రకృతి విపత్తుల సమయంలో అశాంతి చెలరేగిన సమయంలో జనసేవ దళ్ కార్యకర్తలు నిస్వార్థంగా అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించారని, వారి కృషి వెలకట్టలేనిదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జన సేవా దళ్ శిక్షణ శిబిరాన్ని ఆదివారం హెచ్ఎంటి గ్రౌండ్లో నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్, జాతీయ సమితి సభ్యులు ఎండి యూసుఫ్ లు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రానున్న రోజుల్లో వారి బాధ్యత మరింత పెరిగిందని కావున కార్యకర్తలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని అన్నారు. ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభ సందర్భంగా 15 వేలమంది కార్యకర్తలతో జనసేవ దళ్ కవాతును నిర్వహిస్తున్నామని దాంట్లో ఇక్కడి కార్యకర్తలు కూడా సన్నద్ధమై కవాతును జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ బహిరంగ సభకు 42 దేశాల నుండి విదేశీ ప్రతినిధులు వస్తున్నారని అదే విధంగా 5 లక్షల మంది కార్యకర్తలు వస్తున్నారని దాని ద్వారా ఈ దేశంలో రాష్ట్రంలో ఉన్న ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ బలం కలిసి వచ్చి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి మద్దతు తెలుపుతారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ కమ్యూనిజం బలహీన పడిందని వారికి ఖమ్మంలో జరిగే బహిరంగ సభ ద్వారా కమ్యూనిస్టుల బలం తెలుస్తుందని డబ్బు మద్యం పంపిణీ చేయకుండా స్వచ్ఛందంగా లక్షలాది కార్యకర్తలు ఖమ్మం కి తరలివచ్చి ఎర్రవణాన్ని తలపిస్తారని కావున కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి మేడ్చల్ జిల్లా నుండి వేలాదిమంది కార్యకర్తలు జన సేవా దళ్ కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల



● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్

కార్యదర్శి స్వామి అధ్యక్షత వహించగా, ఇన్స్ట్రక్టర్ గా అనిల్ కుమార్ వ్యవహరించగా రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, హరినాథ్ రావు, సత్యప్రసాద్, కౌన్సిల్ సభ్యులు యాదగిరి, బాబు, నరసింహా రెడ్డి, సల్మాన్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్,బాబు శాఖా కార్యదర్శులు సహదేవరెడ్డి, కే వెంకటేష్, గిరిజన సమైక్య కార్యదర్శి స్వరూప, సిపిఐ నాయకులు సహాయ కార్యదర్శి రాములు, కృష్ణ, రాములు, మహేందర్,శ్రీనివాస్, బకర మల్లేష్,భీమేష్,రవి, సామెల్,యాదగిరి, అజీజ్ లతోపాటు 70 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ లేకుంటే దేశం చీకట్లో మగ్గేది

## కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవల ఆధ్వర్యంలో వైభవంగా 205వ వారం జ్ఞానమాల కార్యక్రమం

## ముఖ్య అతిధిగా హాజరైన కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎండి మధార్

**కీసర, జనవరి 11,(అక్షర గళం):**

సామాజిక విప్లవ మహోపాధ్యాయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎండీ మధార్



పేర్కొన్నారు.

దేశంలోని అణగారిన వర్గాలను జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆయన ఎన్నో అవమానాలు ఎదుర్కొని కుల రక్కసి చీకట్లను చీల్చి భారతదేశ ప్రజలకు సమానత్వ ప్రజాస్వామ్యంను అందించిన యోధుడు భారత రాజ్యాంగం నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్ వివరించారు. ప్రజలను చైతన్యం చేస్తూ అంబెద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోయే దిశగా కొనసాగిస్తున్న జ్ఞానమాల కార్యక్రమం మండల కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతుంది.

ఆదివారం 205 వారం జ్ఞానమాల సమర్పణకు ముఖ్య అతిధిగా మండల కమిటీ ఆహ్వానం మేరకు కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎండీ మధార్ విచ్చేశారు. సుమారు 580మంది విద్యార్థులతో వచ్చిన కళాశాల చైర్మన్ మధార్ అంబేద్కర్ సంఘం చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను స్పందిస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సమాజంలో నిమ్నజాతి వర్గాలకు రాజ్య అధికారాన్ని చేరువచేసే దిశగా వైపు అంబేద్కర్ రచన చేసినట్లు వివరించారు. ఆ మహనీయుడు కృషివల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. నేటితరం యువత అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు.

పెద్ద ఎత్తున్న జ్ఞానమాలకు తరలివచ్చిన కళాశాల విద్యార్థులతో కీసర ప్రధాన చౌరస్తా ఓ పండుగ వాతావరణంను తలపించింది. కార్యక్ర మంలో భాగంగా ముఖ్య అతిధికి మండల కమిటీ



అంబేద్కర్ చిత్రపటంకు జ్ఞాపికగా అందజేశారు. ముందస్తుగా బాధ్యతతో ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని మండల కమిటీ పోలీసుల సహకారంతో ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, పులిపాక తిరుపతి, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శిలు తాళ్ళ కిరణ్, కుర్రి పరమేష్, మంచాల



మహేష్, ఎంకిరాల నర్సింగ్ రావు, ముఖ్య సలహాదారులు రొండ్ల కృష్ణ, చినింగని ఆనంద్ రావు, మంగళపురి వెంకటేష్, రాగుల రమేష్ ముదిరాజ్, కీసర శ్రీ సీతారామచంద్ర ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయకపు గంగారాం ముదిరాజ్, కీసర మాజీ వార్డు సభ్యులు శీలం మల్లేష్, మచ్చని రమేష్ యాదవ్, తుడుం శ్రీనివాస్, మాజీ అంబేద్కర్ సంఘం కోశాధికారి కానుకుంట్ల శ్యాం కుమార్, అంబేద్కర్ సంఘం బ్కళాశాల అధ్యాపక బృందం నర్సింహ, భాస్కర్, సంతోష్, యమున, మహేశ్వరి, దమ్మాయిగూడ బీఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు బోడ నరేష్, నాయ కులు కనకయ్య, అంబెద్కర్ సంఘం గ్రామ నాయకులు ఎర్రోల సాయిలు పెద్ద ఎత్తున్న విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# అంబేద్కర్, పూలేల ఆశయల సాధనే వారికి మనమిచ్చే ఘన నివాళులు

- వెనుకబడిన తరగతుల అందరు ఏకమై రాజ్యాధికారం కోసం పోరాడాలి
- యువత అంబేద్కర్ సూచనలతో ముందుకు పోవాలి
- మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి
- సమసమాజ నిర్మాణం కోసం పోరాడాలి
- జ్ఞాన మాల కార్యక్రమంలో గౌడ రవికిరణ్, ఈగ శ్వేత రాజు

**కీసర,జనవరి 11,(అక్షర గళం):**

భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వారు చూపిన మార్గంలో మనందరం నడవడమే వారికి మనం ఇచ్చే గొప్ప నివాళి అని మేడ్చల్



మార్కెట్ కమిటి డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజు, దళిత రత్నా అవార్డు గ్రహీత, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర నాయకులు గౌడ రవికిరణ్ లు అన్నారు. ఆదివారం నాడు దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోనీ రాజీవ్ గృహకల్ప కాలనీ లో మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి



201వ,మహాత్మా జ్యోతిరావు పూలే గారికి 1వ జ్ఞాన మాల కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యి మహనీయుల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగానే కాక ఆయన గురువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే గారు కలలు కన్న ఆశయలను సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ స్థాపన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన కలలు కన్న భారత దేశాన్ని నిర్మించడానికి యువత ముందుకు రావాలి. విద్య, సామాజిక న్యాయం, చైతన్యం, హక్కుల పరిరక్షణ?ఇవి అంబేద్కర్ చూపిన మార్గాలు. వాటిని ఆచరణలో పెట్టినప్పుడే మనం మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకపోయిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, అర్జికే మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాటా రాజు, సలహాదారులు అబ్బులు, రాజేంద్ర ప్రసాద్, మాజీ అధ్యక్షురాలు రూప చంద్రమౌళి, కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈగ రాజు, కోశాధికారి చెన్నయ్య, రిపోర్టర్ విష్ణు మోహన్, మాల సంఘం సభ్యులు జయమయ్య, శ్రీను, బీసీ సంఘం నేత బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.






# శ్రీ చిత్తారమ్మ దేవి నగర్‌లో కనుల పండుగగా సంక్రాంతి సంబరాలు

**అక్షర గళం, కుత్బుల్లాపూర్:** గాజులరామారం డివిజన్ శ్రీ చిత్తారమ్మ దేవి నగర్ లోని శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు శనివారం సంక్రాంతి వేడుకలు కన్నుల పండుగ గా జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ , చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అధ్యక్షత వహించగా కూన శ్రీనివాస్ గౌడ్ , సమీప కాలనీ ప్రెసిడెంట్స్ సెక్రటరీ లు హాజరయ్యారు. ఈ ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రదర్శ న కనబరచిన ముగ్గురు మహిళలను విజేత లు గా ప్రకటించి వారికి పట్టుచీరలు బహుమతి గా అందించారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడమన బాధ్యత అని, దాన్ని గుర్తు చేసుకోవడం కోసమే ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నాం అని చెప్పారు. సాక్షి , శ్రీఎస్‌పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్న ముగ్గుల పోటీల లో రంగు రంగుల హరివిల్లులు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచి ప్రేక్షకులను కనువిందు చేశాయన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతిఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.





PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154